క్లుప్తంగా

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి


విద్యార్థులకు గుడ్డ సంచులను అందజేస్తున్న దృశ్యం

మునగపాక: ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని స్పందించే హృదయం చారిటబుల్ ట్రస్ట్ గౌరవాధ్యక్షుడు కేవీ రమణ కోరారు. సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. విద్యార్థులకు గుడ్డ సంచులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వినియోగం చొద్దన్నారు. మొక్కలు నాటడం, వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ పంపిణీ


మెటీరియల్ అందజేస్తున్న వింగ్స్ ఫౌండేషన్ ప్రతినిధులు

యలమంచిలి రూరల్: పట్టణంలోని ప్రభుత్వ, రైల్వే స్టేషన్ రోడ్డు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వింగ్స్ ఫౌండేషన్ ప్రతినిధులు ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ శనివారం పంపిణీ చేశారు. జిల్లాలో ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్ అందజేస్తున్నామని వింగ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆనంద్ తెలిపారు. ప్రధానోపాధ్యాయిని భవానీ, ఉపాధ్యాయులు నాగేశ్వర్రావు, పద్మావతి, సింగ్, పీఈటీ మూర్తి, భవానీ పాల్గొన్నారు.

కుక్కలకు తప్పనిసరిగా టీకాలు

అచ్యుతాపురం(మునగపాక): ప్రపంచ రేబిస్ డే సందర్భంగా అచ్యుతాపురం మండలం హరిపాలెం పీహెచ్‌సీ వద్ద శనివారం డాక్టర్ శ్రావణి అవగాహన కల్పించారు. రేబిస్ వ్యాధి కుక్క లేదా ఇతర జంతువులు కరవడం వల్ల మనుషులకు వస్తుందన్నారు. జబ్బుతో ఉన్న జంతువు మనిషిని కరిస్తే ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందన్నారు. ఇందుకోసం కుక్కలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. పీహెచ్‌సీలో కుక్కకాటుకు సంబంధించిన వ్యాక్సిన్ అందుబాటులో ఉందన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి సూరిశెట్టి శ్రీనివాస్, ఆరోగ్య బోధకురాలు రామలక్ష్మి, ఆరోగ్య పర్యవేక్షకురాలు సునీత, ఉమామహేష్, వైద్య సిబ్బంది శాంతి, గణేష్, నాగేశ్వరరావు, ముఖేష్, రమణ, వర్ధిని పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: ప్రపంచ రేబిస్ డే సందర్భంగా శనివారం సర్వసిద్ధిలో పీహెచ్‌సీ వైద్యాధికారి శక్తిప్రియ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పెంపుడు జంతువులకు విధిగా టీకాలు వేయించాలని కోరారు. పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దుర్గాదేవి రాట మహోత్సవం

మునగపాక: వాడ్రాపల్లిలో దుర్గాదేవి తల్లి రాట మహోత్సవం శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి స్థానిక పెద రామస్వామి ఆలయ ప్రాంగణంలో కార్యక్రమం జరిగింది. ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి రాటను ప్రతిష్ఠించారు. సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, పెద్దలు మళ్ల వరహా నరసింగరావు, కొయిలాడ దశావతారం, మళ్ల శేషు, పెతకంశెట్టి రామజోగినాయుడు, లీలా భాస్కరరావు, రాము పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

మునగపాక: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మునగపాక జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు కోరారు. ఇటీవల గణపరిత హైస్కూల్‌లో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో మునగపాక విద్యార్థులు వాలీబాల్, కబడ్డీలో విశేష ప్రతిభ కనబరిచి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శనివారం వీరితోపాటు పీడీ సన్యాసిరావును ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రశస్త యాప్‌పై అవగాహన

నక్కపల్లి: ప్రత్యేక అవసరాల విద్యార్థుల కోసం ప్రభుత్వం రూపొందించిన ప్రశస్త యాప్‌ను ఉపాధ్యాయులంతా మొబైల్స్‌లో డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించాలని ఎంఈవో- 2 వేమగిరి నూకరాజు, ఐఈఆర్టీ ఉపాధ్యాయిని యాస్మిన్ సూచించారు. శనివారం వారు పలు పాఠశాలల్లో యాప్ వినియోగంపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ప్రత్యేక అవసరాలు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి అవసరాలను గుర్తించి యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఉపాధ్యాయుడు డి. నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.


తిమ్మరాజుపేటలో వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు


చూచుకొండ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న పార్టీ శ్రేణులు


ధర్మవరం వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


బెంగళూరులో వేంకటేశ్వరస్వామికి పూజలు చేస్తున్న సాయిబాబా దంపతులు

చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లకు సద్బుద్ధి ప్రసాదించాలి

- సూపర్ సిక్స్‌పై వ్యతిరేకతను కప్పి పుచ్చుకునేందుకు జగన్‌పై ఆరోపణలు
- లడ్డూలో కల్తీ నెయ్యిపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి
- పలు ఆలయాల్లో మాజీ ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు పూజలు


నాగులాపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు


పూజల కోసం ఉపమాక తరలివచ్చిన పార్టీ శ్రేణులు

అచ్యుతాపురం(మునగపాక): సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేని సీఎం చంద్రబాబు మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై లడ్డూలో కల్తీ పేరిట బురద రాజకీయం చేయడం సమంజసం కాదని మాజీ ఎమ్మెల్యే యూవీ రమణమూర్తిరాజు విమర్శించారు. ప్రజా వ్యతిరేకతను కప్పి పుచ్చుకునేందుకు కుతంత్ర రాజకీయాలకు తెరలేపారని దుయ్యబట్టారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అజ్ఞానంతో తిరుమల లడ్డూను అపవిత్రం చేశారంటూ నిరాధారమైన వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు అచ్యుతాపురం మండలం వెదురువాడలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో రమణమూర్తిరాజు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. చంద్రబాబుకు, పవన్‌కల్యాణ్‌లకు సద్బుద్ధి వచ్చేలా చూడాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దేశంశెట్టి శంకరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ కోన సంధ్య, జెడ్పీటీసీ లాలం రాంబాబు, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు నర్మాల కుమార్, మాజీ ఎంపీపీ చేకూరి శ్రీనివాస రాజు, పార్టీ నేతలు పిన్నమరాజు వాసు, వడిశెల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మునగపాక మండలంలో...

మునగపాక మండలం వేంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే యూవీ రమణమూర్తిరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, ఎంపీటీసీ మళ్ల కాశీ సురేష్, కాండ్రేగుల చందు, బొడ్డేడ బుజ్జి, పొలిమేర గణేష్, ద్వారం జానకీరామ్, బొద్దపు శ్రీరామమూర్తి, సూరిశెట్టి రాము కార్యక్రమంలో పాల్గొన్నారు. తిమ్మరాజుపేట వేంకటేశ్వర స్వామి ఆలయంలో పార్టీ శ్రేణులు పాల్గొని పూజలు నిర్వహించారు. పార్టీ నేతలు నరాలశెట్టి సూర్యనారాయణ, దొడ్డి వరహా సత్యనారాయణ, ఇల్లా నాగేశ్వరరావు, గుంట్ల అప్పారావు, మొల్లేటి నారాయణరావు, శరగడం జగన్నాథరావు పాల్గొన్నారు. చూచుకొండ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సర్పంచ్ దొడ్డి సూరప్పారావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఎంపీటీసీ కాండ్రేగుల కిరణ్‌కుమార్, చదరం అప్పలనాయుడు పాల్గొన్నారు.

రాంబిల్లి(యలమంచిలి): రాంబిల్లి రామాలయంలో పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్సార్‌సీపీ రాంబిల్లి మండల అధ్యక్షుడు పిన్నమరాజు కిశోర్ రాజు, మాజీ అధ్యక్షుడు శ్రీనుబాబు, యూత్ అధ్యక్షుడు, ధూళి వెంకి, కొవిరి రామకృష్ణ, ధూళి బుజ్జి, ధూళి సూర్యచంద్ర, రేఖా నందగోపాల్, చెల్లూరి నూకరాజు, బద్ది నారాయణరావు, బద్ధి ఆనంద్, తేలు ఈశ్వరరావు పాల్గొన్నారు.

ధర్మవరం వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

యలమంచిలి రూరల్: స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు ధర్మవరం వేంకటేశ్వరస్వామి ఆలయంలో పాప ప్రక్షాళన పూజలు చేశారు. ఎంపీపీ బోదెపు గోవింద్, పార్టీ పట్టణాధ్యక్షుడు బొద్దపు ఎర్రయ్యదొర, మున్సిపల్ వైస్ చైర్మన్లు అర్రెపు సత్య గుప్తా, బెజవాడ నాగేశ్వర్రావు, వార్డు కౌన్సిలర్లు పిట్టా సత్తిబాబు, దూది నర్సింహమూర్తి, నాయకు లు సేనాపతి రాము, పిల్లా త్రినాథ్, సిద్ధా నూకేశ్వర్రావు, కొఠారు కొండబాబు, మోహన్ పాల్గొన్నారు.

చంద్రబాబు పాపాల నుంచి తిరుమల పవిత్రతను కాపాడాలి

నక్కపల్లి: చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న పాపాల నుంచి తిరుమల పవిత్రతను కాపాడాలంటూ వైఎస్సార్ సీపీ శ్రేణులు శనివారం తిరుమల తిరుపతి అనుబంధ ఆలయం ఉపమాక వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగుల ఆధ్వర్యంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఉపమాక వేంకటేశ్వర స్వామివారిని వేడుకున్నారు. ముందుగా ప్రధాన రాజగోపురం ఎదురుగా అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టారు. ఏడుకొండల వాడా వేంకటరమణ, గోవిందా, గోవిందా అంటూ గోవింద నామస్మరణ చేస్తూ.. బేడా మండపం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం స్వామి వారు ఉత్సవమూర్తులు క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామివారి సన్నిధిలో పూజలు నిర్వహించారు. తదుపరి ఆండాళ్లమ్మవారి సన్నిధిలోనూ పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో జోగులు మాట్లాడుతూ కూటమి పాలనపై వస్తున్న వ్యతిరేకతతో ప్రజల దృష్టిని మరల్చేందుకు తిరుమల వెంకన్నను తన రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబు వాడుకుంటున్నారని దుయ్యబట్టారు. తిరుమల పవిత్రతను భక్తుల మనోభావాలను ఆ ఏడుకొండల వాడే కాపాడుకోవాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జిల్లా వ్యవసాయ సలహామండలి మాజీ చైర్మన్ చిక్కాల రామారావు తెలిపారు. జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, నక్కపల్లి, ఎస్.రాయవరం మండల అధ్యక్షులు బొలిశెట్టి గోవిందరావు, శీరం నర్సింహమూర్తి, సర్పంచ్‌లు తళ్ల భార్గవ్, పి. వెంకటేశ్వరరావు, ముసలయ్య, నాగఅప్పలరాజు, కోడ కోటేశ్వరరావు, వెదుళ్ల రమణ, లోవరాజు, కర్రి సత్యనారాయణ, జి. నర్సింహమూర్తి ఎంపీటీసీలు గొర్ల గోవిందు, లొడగల చంద్రరావు, నిట్ల గోవిందు, సీనియర్ నాయకులు దనిశెట్టి బాబూరావు పొడగట్ల పాపారావు, కొణతాల శ్రీను, దేవవరపు వెంకటేశ్వరరావు, గెద్దమూరి శ్రీను, రాజేష్ ఖన్నా, అల్లాడ కొండ, జగతా శ్రీను, జి. బాబూరావు, అన్నవరం, నూకతాత, కోనేపుత్రరావు, మహిళా నాయకులు శేషారత్నం, పైడితల్లి పాల్గొన్నారు.

పాయకరావుపేట: తిరుమల లడ్డూపై చంద్రబాబు చేసిన తప్పుడు ఆరోపణలకు తగిన శిక్ష విధించాలని వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, సతీమణి అమరేశ్వరి పూజలు చేశారు. బెంగళూరు ప్రత్యేక కార్యక్రమానికి వెళ్లిన వీరు అక్కడ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు.

చంద్రబాబుది డైవర్షన్ పాలిటిక్స్

మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు

నక్కపల్లి: డైవర్షన్ పాలిటిక్స్ చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, పార్టీ సీనియర్ నాయకులు వీసం రామకృష్ణ, చిక్కాల రామారావు ఆరోపించారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ మూడు నెలలు పూర్తి కావస్తున్నా ఎన్నికల హామీల్లో ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. దాంతో ప్రజల నుంచి వ్యతిరేకత వస్తోందన్నారు. కూటమి నాయకులు మంచి ప్రభుత్వం పేరుతో ప్రజల్లోకి వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా అడ్డుకుంటామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి నెరవేర్చలేకపోయారన్నారు. తల్లికి వందనం కింద ఇంట్లో అందరికి రూ.15 వేలు చొప్పున ఇంతవరకు జమ చేయలేదన్నారు. అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు ఇంకా ఇవ్వలేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి, ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వకపోవడంతో ప్రజలంతా కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారన్నారు. వరదల నుంచి విజయవాడ ప్రజలను కాపాడటంలో చంద్రబాబు సర్కారు విఫలమయిందన్నారు. వీటన్నింటిపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. వీటి నుంచి ప్రజల దృష్టిని మరల్చి మరో ఏడాది పాటు మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టేందుకు తిరుమల వెంకన్నను రాజకీయంగా ఉపయోగించుకుంటున్నారన్నారు. తనపై వస్తున్న వ్యతిరేకత నుంచి తప్పించుకోడానికి ఏదో ఒక అంశాన్ని తెర మీదకు తెచ్చి పబ్బం గడుపుకుంటారన్నారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషి


కొత్తూరులో భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


రాంబిల్లి మండలంలో భగత్‌సింగ్ జయంతి వేడుకల్లో సీఐటీయూ నేతలు

అచ్యుతాపురం(మునగపాక): ప్రతి ఒక్కరూ భగత్‌సింగ్ ఆశయ సాధనకు పాటు పడాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.రాము కోరారు. అచ్యుతాపురం మండలం మోసయ్యపేట పంచాయతీ కొత్తూరులో శనివారం భగత్‌సింగ్ 117వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. పలువురు భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పించారు. సీఐటీయూ మండల కన్వీనర్ సోమునాయుడు, శెట్టి మహలక్ష్మినాయుడు, తిరుపనిరావు, నవీన్, నల్లమూరి, దమ్ము పాల్గొన్నారు.

రాంబిల్లి (యలమంచిలి): భగత్‌సింగ్ ఆశయాలకు అనుగుణంగా అందరూ పని చేయాలని డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి నాగమంత్రి నారాయణరావు, మాజీ నాయకుడు జి.దేముడునాయుడు కోరారు. రాంబిల్లిలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పరిపాలన పూర్తిగా పక్కన పెట్టిందని, ఇప్పటికైనా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలుపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా వారు కోరారు. లడ్డూ వ్యవహారంపై సిట్ దర్యాప్తు బృందం చూసుకుంటుందన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు దోని కాశీయ్య, సిహెచ్ గంగరాజు, సిహెచ్ అప్పలరాజు, పి.శ్రీను, చిన్న, నాగేష్, నర్సింగరావు పాల్గొన్నారు.


యలమంచిలి రూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ 117వ జయంతి వేడుకలు నిర్వహించారు. మహనీయుని సేవలను పలువురు కొనియాడారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం రమణ, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతకాయల శివాజీ, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కె. మణికంఠ, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం బాలాజీ, రవి, డీవైఎఫ్ఐ నాయకులు కే సోమునాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.


దైవ చింతనతో మానసిక ప్రశాంతత


వినాయక విగ్రహాన్ని దర్శించుకుంటున్న వైఎస్సార్‌సీపీ నేతలు

మునగపాక: ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవరచుకోవాలని, తద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు కోరారు. వినాయక ఉత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక దళితవాడలో ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ముందుగా వినాయక విగ్రహాన్ని జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, సర్పంచ్ దిమ్మల అప్పారావు, పార్టీ నేతలు పిల్లి అప్పారావు, కోనపల్లి రామ్మోహనరావు, ఆడారి కాశీబాబు, కరణం గణేష్, మహేష్ తదితరులు దర్శించుకున్నారు.

నియోజకవర్గ స్థాయి పోటీల్లో సత్తా


జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన బాలికలు


జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన గుడివాడ విద్యార్థులు

కోటవురట్ల: నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాములవాక కిల్లాడ రామ్మూర్తినాయుడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. పాయకరావుపేట మండలం ఎస్.నర్సాపురం జెడ్పీ హైస్కూల్‌లో నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహించారు. అండర్-14 ఖోఖోలో ఎల్. గౌతమ్, అండర్ -17లో పి.రాజేష్, కబడ్డీలో కె.దుర్గాప్రసాద్, చెస్‌లో సత్య వరుణ్ కుమార్ విజయం సాధించారు. వీరు పతకాలు సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. విజేతలను హెచ్ఎం లక్ష్మీనారాయణ, పీడీ అచ్యుతరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

పాయకరావుపేట: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో భాగంగా రెండో రోజు శనివారం ఎస్.నర్సాపురం జెడ్పీ హైస్కూల్‌లో నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, షటిల్, బ్యాడ్మింటన్, ఖోఖో, చెస్, యోగా, అథ్లెటిక్స్ అంశాల్లో విద్యార్థులు పోటీపడ్డారు. ఇందులో గెలుపొందిన టీమ్‌లను జిల్లా స్థాయికి పంపించనున్నట్టు నియోజకవర్గ కో ఆర్డినేటర్ రవికుమార్ తెలిపారు. ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ, ఎస్ఎంసీ చైర్మన్ ఎం.ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో పీడీ, హెచ్ఎం

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

ఎస్.రాయవరం: గుడివాడ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పీడీ కుందూరు రాజు శనివారం తెలిపారు. నియోజకవర్గ స్థాయి పోటీల్లో అయిదుగురు కబడ్డీ, బాలికల విభాగంలో ముగ్గురు షటిల్ బ్యాడ్మింటన్‌లో రాణించి ఎంపికయినట్టు చెప్పారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు భాస్కర్, మహేశ్వరి, సుధాలక్ష్మి, శ్రీదేవి, భవాని అభినందనలు తెలిపారు.

డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు

యలమంచిలి రూరల్: మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, రహదారి భద్రత దృష్ట్యా వాహన చోదకులందరూ నియమాలు పాటించాలని సీఐ ధనుంజయరావు సూచించారు. కొక్కిరాపల్లి కూడలి వద్ద డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల కలిగే నష్టాలను ఆయన వాహన చోదకులకు వివరించారు. ట్రాఫిక్ ఎస్సై బి రామకృష్ణ, ఆచారి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం


అసంపూర్తి ఇళ్లను పరిశీలిస్తున్న డీఎల్‌డీవో మంజులావాణి


ఉపమాకలో లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు


హౌసింగ్ లబ్ధిదారులతో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి లచ్చన్న

మునగపాక: ప్రతి ఒక్కరూ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని డీఎల్‌డీవో మంజులావాణి తెలిపారు. మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమంలో భాగంగా నాగులాపల్లిలో జగనన్న కాలనీలో అసంపూర్తిగా నిలిచిన ఇళ్లను శనివారం ఆమె పరిశీలించారు. ఎంపీడీవో ప్రసాద్, ఈవోపీఆర్డీ వెంకటలక్ష్మి, హౌసింగ్ ఏఈ రాము తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు తక్షణమే పూర్తి చేయాలి

నక్కపల్లి: మండలంలో జగనన్న కాలనీల్లో అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను తక్షణమే పూర్తిచేయాలని మండల ప్రత్యేకాధికారి ప్రసాద్, తహసీల్దార్ అంబేడ్కర్, ఎంపీడీవో సీతారామరాజులు తెలిపారు. శనివారం వివిధ శాఖల అధికారుల బృందం 37 కాలనీల్లో లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరమైన మెటీరియల్, బిల్లు చెల్లింపుల ప్రక్రియ మొదలు పెడతామన్నారు. ఆర్ఎల్, ఆర్‌సీ స్థాయిల్లో ఇళ్లను వచ్చే నెల 31లోగా పూర్తి చేయాలన్నారు. బేస్‌మెంట్ లెవెల్‌లో ఇళ్లు వచ్చే ఏడాది మార్చి 31లోపు పూర్తి చేయాలన్నారు. ఈలోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయని వారికి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు నిలిపివేస్తారన్నారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, టీడీపీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్, నాయకులు కొప్పిశెట్టి బుజ్జి గృహ నిర్మాణ శాఖ ఏఈ జగన్, ఈవోపీఆర్డీ సత్యనారాయణ పాల్గొన్నారు.

త్వరితగతిన ఇళ్ల నిర్మాణం

పాయకరావుపేట: లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి సిహెచ్.లచ్చన్న తెలిపారు. ప్రతి గ్రామంలోను ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన సదస్సు శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీఎల్‌పురంలో సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. లబ్ధిదారులు వచ్చే సంవత్సరం మార్చిలోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. సమావేశాల్లో మండల స్థాయి అధికారులు, గ్రామ కార్యదర్శులు, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: దార్లపూడి జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను మండల ప్రత్యేకాధికారి ఎస్వీ ఎస్ సుబ్బలక్ష్మి శనివారం పరిశీలించారు. అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించుకోవాలని అవగాహన కల్పించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో సత్యనారాయణ, చినగుమ్ములూరు సర్పంచ్ గాడి అప్పలనరసింహ, పంచాయతీ కార్యదర్శి రమేష్‌బాబు, వీఆర్వో జోగారావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యం

- మండల సమావేశంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

యలమంచిలి రూరల్: నియోజకవర్గంలో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని, ఇందుకు సర్పంచులంతా తమ గ్రామాలపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అన్నారు. ఎంపీపీ బోదెపు గోవింద్ అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన మండల సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే వచ్చే ఐదేళ్లలో గ్రామాల్లో అభివృద్ధిపై ప్రణాళికాబద్ధంగా పనిచేయడానికి సహకరించాలని కోరారు. పులపర్తిలో నాలుగు సెంట్ల గ్రామకంఠం భూమిని ఓ వ్యక్తి ఆక్రమించుకున్నట్టు చెప్పినా అధికారులు చర్యలు తీసుకోవడంలేదని సర్పంచ్ సిద్ధా నూకేశ్వర్రావు ప్రస్తావించారు. రేగుపాలెంలో స్వచ్ఛంద సంస్థకు అమ్మిన స్థలాన్ని మళ్లీ అమ్మిన వ్యక్తే ఆక్రమించుకున్నాడని, దీనిపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ రాజాన మహాలక్ష్మి కోరారు. జిరాయతీ స్థలంపై తామేమీ చేయలేమని రెవెన్యూ అధికారులు చెప్పారు. మండల వ్యవసాయ కార్యాలయ భవన నిర్మాణానికి స్థలం కేటాయిస్తే, నిధులు ఇస్తామని ఉన్నతాధికారులు చెప్పారని ఏవో పొలిమేర మోహనరావు తెలిపారు. స్థలాన్ని పరిశీలించాలని రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే చెప్పారు. ఎంపీడీవో కొండలరావు, ఏవో ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.